## మంతన్ గౌరెల్లిలో దారుణం



2

నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
ఉమ్మడి రంగారెడ్డి జిల్లా

శుక్రవారం 13 జూన్ 2025 | ఎడిటర్ పాలగోని రాజేష్ | పేజీలు 4 | వేల 4

# విద్యతోనే "పేదరికం నిర్మూలన దేశ అభివృద్ధి సాధ్యం

**-షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్.**

**-షాద్ నగర్ పట్టణంలోని కుంటబడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందజేసిన ఎమ్మెల్యే..**



షాద్నగర్ నేటి ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 12):
విద్యతోనే పేదరికం, దేశ అభివృద్ధి జరుగుతుంది అని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలో బడులు తెచ్చుకున్న సందర్భంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కుంటబడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల



బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే పాఠశాలకు విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పాఠశాలకు చేర్చిందని ఇది విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు. పట్టణంలో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కళాశాల నిర్మాణం కూడా జరుగుతుందని ఇది అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్మాణం జరుగుతుందన్నారు. హైదరాబాదు లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా షాద్ నగర్ పట్టణంలోని ఒక మహత్తరమైన కార్యక్రమంలగా కొనసాగిస్తున్నామన్నారు. ఇక విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని అప్పులు చేసి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నారని కాబట్టి ప్రైవేటు పాఠశాలలో పది అక్షరాలు నేర్చుకున్న అంతే ప్రభుత్వ పాఠశాలలో రెండు అక్షరాలు నేర్చుకున్న దానితో సమానమని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నరు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని కాబట్టి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విద్యార్థులు పూలతో ఘనంగా స్వాగతం పలికారు. తిరిగి ఎమ్మెల్యే కూడా విద్యార్థులపై పూలు చల్లుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల విద్యాధికారి మనోహర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ చెంది తిరుపతిరెడ్డి,అగ్గనూర్ బస్వం, ఇబ్రహీం, ఖదీర్, తుపాకుల శేఖర్, అర్జున్ లక్ష్మణ్, దిలీప్ ,రాజేష్ గౌడ్,మాధువలు,శ్రీనివాస్, కొమ్మ కృష్ణా, జంగారి రవి లింగారెడ్డి గూడ అశోక్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ



షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 12):
విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని మండల అధికారి కిష్టయ్య అన్నారు. గురువారం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ, దత్తాయపల్లి గ్రామాల ప్రభుత్వ పాఠశాలలోబడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు తిరిగి ప్రారంభమైన సందర్భంగా మండలంలోని పాపిరెడ్డి గూడ ఉన్నత పాఠశాల మరియు పాపిరెడ్డి గూడ ప్రాథమిక పాఠశాల మరియు దత్తయ్యపల్లి మండల ప్రాథమిక పాఠశాల లలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని నూతనంగా వచ్చిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులు మరియు దుస్తులు పంపిణీ చేశారు .ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కృష్ణయ్య, మండల విద్యాధికారి చంద్రశేఖర్ ఆ యా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠ శాల అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ మెయిన్ రోడ్ విస్తరణ కోసం మార్కింగ్.

**- మధ్యలో నుండి అటు75 పీట్లు ఇటు 75 ఫీట్లు వెడల్పు..?**

షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 12): షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్ విస్తరణ లో భాగంగా గురువారం కొలతలతో మార్కింగ్ చేస్తున్నా మున్సిపల్ అధికారులు. కమిషనర్ సునీత టౌన్ ప్లానర్, డిఈ, ఏఈ,మేనేజర్, పోలీస్ సిబ్బంది మున్సిపల్ కార్మికులతో మార్కింగ్ మొదలుపెట్టారు.





# మంతన్ గౌరెల్లిలో దారుణం

**-90 సం. ల వృద్ధురాలి పై అత్యాచారం -అత్యాచారం చేసి పరారైన దుండగులు**

**-యాచారం పోలీసులు నిందితుల కోసం గాలింపు -అతి తొందరగానే పట్టుకుని అరెస్టు చేస్తాం-సీఐ నందీశ్వర్ రెడ్డి**

యాచారం సూర్య న్యూస్ ( జూన్ 12):. రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, మంతన్ గౌరెల్లి లో దారుణం చోటు చేసుకుంది. బుధవారం అర్ధరాత్రి 90 ఏండ్ల వృద్ధురాలు తన ఇంట్లో నిద్రిస్తుండగా .. గుర్తు తెలియని వ్యక్తులు అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఆమెపై దాడి చేసి , అత్యాచారం చేసి దుండగులు పరారయ్యారు. గురువారం ఉదయం అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు ఆమెను చూడగా, రక్తమడుగులు కనిపించింది. వెంటనే యాచారం పోలీసులకు గ్రామస్తులు సమాచార అందించారు. ఘటన స్థలానికి వెంటనే పోలీసులు బయలుదేరారు. వృద్ధురాలిని పరిశీలించగా అదే గ్రామానికి చెందిన గుర్తుతెలియని దుండగులు అత్యాచారానికి పాల్పడినట్లు ఆరా తీస్తున్నారు. వృద్ధురాలిని హైదరాబాదులో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమె ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఆమెకు పరిస్థితి విషమంగానే ఉన్నట్టు తెలిసింది. ఆమెకు ముగ్గురు కుమారులు నిరుపేద కుటుంబం, ఒకరు అమెరికాలో ఉంటున్నాడు, ఇంకొకరు హైదరాబాదులో హొటల్లో పనిచేస్తున్నాడు. మూడవ కుమారుడు చనిపోయాడు. ఆమె సుమారు



20 సంవత్సరాల నుండి ఒంటరిగాని ఆ గ్రామంలోని జీవిస్తున్నది. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరమని యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు. దుండగులను వెంటనే పట్టుకొని అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉయ్యాల మధు, సత్యనారాయణ పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యాభివృద్ధి కోసం కృషి

**-ఎంఈఓ పాండురంగారెడ్డి**

**-విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ**

**-పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయాలి**

**-మాజీ ఎంపిటిసి కొర్ర అరవింద్ నాయక్**

యాచారం సూర్య న్యూస్ ( జూన్ 12):. ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించే విధంగా కృషి చేస్తున్నామని యాచారం ఎంఈఓ పాండురంగారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో మంతన్ గౌరెల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి అనుభవాగ్నులైన ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. ప్రైవేటు పాఠశాలలో అనుభవం లేని ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థుల నుండి నర్సరీ కేవలం సుమారు 30, వేలు నుండి 10 వరకు లక్షలలో ఫీజులు వసూలు చేస్తున్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం పాఠశాలలకు పంపించాలని విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ బడిలోని నర్సరీ, యూకేజీ, ఎల్కేజీ ప్రభుత్వం అనుమతించింది అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు సద్వినియం చేసుకోవాలని సూచించారు. మాజీ ఎంపీటీసీ కొర్ర అరవింద్ నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఆర్థికంగా అభివృద్ధి తోడ్పడుతానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థలను





ప్రోత్సహించాలని మండల విద్యాధికారని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ కోర్ర జ్యోతి, చందు నాయక్, సెక్రటరీ ప్రశాంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కిరణ్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సుజాత, కృష్ణయ్య, వనం భాస్కర్, మౌలాల్ ,సతీష్ కుమార్, అంగన్వాడి టీచర్ జ్యోతి, కిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు

# వృద్ధురాలిపై అత్యారం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

**-సిపిఎం మండల కమిటీ సభ్యులు చందు నాయక్ , తావు నాయక్ డిమాండ్**

యాచారం సూర్య న్యూస్ (జూన్ 12):. మండల పరిధిలో మంతన్ గౌరెల్లి గ్రామంలో ఒక వృద్ధురాలుపై బుధవారం అర్ధరాత్రి నిద్రిస్తుండగా , అత్యాచారం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్ చందు నాయక్, తావునాయకు డిమాండ్ చేశారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలపై ఎక్కడో ఒకచోట హత్యాచారాలు, మానభంగాలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరమని అన్నారు. వృద్ధురాలికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు, పార్టీ నాయకులు బట్టు జంగయ్య, కే కుమార్, పంతు నాయక్, భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం:

**- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

ప్రభాత సూర్య– తుర్కయంజాల్ :
విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థు లంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి ఆకాంక్షించారు.గురువారం తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని ఇంజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకో వడానికి ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తోం దని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోంది కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని చెప్పారు.తెలిపారు.కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్ పర్సన్ గుండ్ల పల్లి హరిత ధనరాజ్ గౌడ్, ఎంఈఓ జగదీష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు బొక్క వంశీధర్ రెడ్డి, ఎండి గౌస్ పాషా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరో శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తులు, పుస్తకాల పంపిణీ





ప్రభాత సూర్య– తుర్కయంజాల్ :
ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తారని పురపాలక సంఘం మాజీ కౌన్సిల్ ఫ్లో లీడర్ కోసికే ఐలయ్య అన్నారు. కంగారు పురపాలక సంఘం పరిధిలోని కమ్మగూడ లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థు లకు యూనిఫామ్‌లు, పుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాట్రావత్ తావునాయక్, ఉపాధ్యాయురాలు అలివేలు, ఎం మహాలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులుపాల్గొన్నారు.

# స్వచ్ పీర్జాదిగూడ"కు అందరూ సహకరించండి

## - ప్రత్యేక అధికారి కె.సత్యనారాయణ





పీర్జాదిగూడ-ప్రభాత సూర్య:
"స్వచ్ పీర్జాదిగూడ"కు అందరూ సహకరించాలని, 100 రోజుల ప్రణాళికలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ అన్నారు. గురువారం 11వ రోజు కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరుపై ఆరా తీశారు. వివిధ వార్డులతో జరుగుతున్న అవగాహన కార్యక్రమాలపై, ప్రజల స్పందన గురించి కమిషనర్ త్రిల్లేశ్వర్రావు ప్రత్యేక అధికారికి వివరించారు. అనంతరం స్వయం సహాయక సంఘాలపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 16 స్వయం సహాయక సంఘాలకు రూ.2 కోట్ల 40 లక్షల చెక్కును పంపిణీ చేశారు. 33 ఎస్.హెచ్.జి గ్రూపులకు రూ.5 కోట్ల 20లక్షల 70 వేలు మంజూరీ అయినట్లు తెలిపారు. బుద్దానగర్, పాత పీర్జాదిగూడలో 6,12,22 వార్డులలో 45 మంది వీధివ్యాపారులకు షాపుల కేటాయింపు పత్రాలు అందజేశారు. కోటి మహిళలను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో కొత్తగా 278 స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయమని ఆదేశించారు. జూలై 25న స్వయం సహాయక సంఘాల కుటుంబ సభ్యులకు కంటి వ్యాధులకు సంబంధించిన ఆరోగ్య శిబిరంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ బ్యాంక్ మేనేజర్ను ప్రత్యేక అధికారి అభినందించారు. స్వచ్ఛతపై అవగాహన కల్పించే కరపత్రాలను స్వయం సంఘాల సభ్యులకు పంపిణి చేసి, అందరికి అవగాహణ కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టిఎస్వీఎన్ త్రిల్లేశ్వర్రావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి. సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్ కుమార్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి. బాలమురళికృష్ణ, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోపగల్ల శంకరయ్య మరణం బాధాకరం

### -లిసీనియర్ జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే హెచ్ 143 నియోజకవర్గ అధ్యక్షుడు సుర మోని సత్యనారాయణ.



ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 12
గోపగల్ల శంకరయ్య మృతి బాధాకరమని టీయూ డబ్ల్యూ జె హెచ్143 ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు సురేమోని సత్యనారాయణ అన్నారు ఇబ్రహీంపట్నం భారత్ టుడే రిపోర్టర్ కొంగర కాలన్ గ్రామవాసి గోపగాళ్ల సురేందర్ తండ్రి గోపగల శంకరయ్య స్వర్గస్తులైన విషయం తెలుసుకుని అంత్యక్రియల హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. సురేందర్ ను ఓదార్చిన సీనియర్ రిపోర్టర్ మిత్రులు సురమోని సత్యనారాయణ, చెరుకూరి రాజు, సురమోని బాబు, చెరుకూరి మల్లేష్, యాదగిరి, సైదులు, యాదగిరి, బుగ్గరాములు, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో విన్నతులు.

## - 10 గుంటల భూమి రికార్డుకు నమోదు చేయండి సార్

షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 12):
ఫరూక్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న అధికారుల కు వినతి పత్రాలు ఇస్తున్న గ్రామ రైతులు. గ్రామానికి చెందిన పాత్లవత్ తులసిరాం రాథోడ్ తండ్రి బధ్య ,గంట్లవెల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 19/%ూె%ూ%/1/1/1/లో.. 10 గుంటల భూమి ఆన్లైన్ లో గతంలో నమోదు కాలేదు అని 2019 -2020 లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చాను. కానీ నాకు ఆనాటి ప్రభుత్వ అధికారులు నా 10 గుంటలు భూమి నమోదుచేయలేదు.దయచేసి ప్రజాప్రభుత్వం కల్పించిన రెవెన్యూ సదస్సు లో నాకు రావలసిన పది గుంటల భూమి నా పేరు పైన నా నమోదు చేయగలరని గంట్లవెల్లి రెవెన్యూ సదస్సులో తులసి రామ్ రాథోడ్ కుటుంబ సభ్యులు వినతి పత్రం ఇచ్చారు .






# క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వెన్ను తడుతున్న తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

### క్రీడాకారుడు అథ్లెట్ రాయుడును అభినందించిన కేశంపేట మాజీ జెడ్పిటిసి

షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 12):
గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిసే ఉన్నత శిఖరాలను అదిరోయిస్తారు అంటున్న కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు.తెలంగాణ మారాథోన్ 5కే రన్ పోటీలలో మేకగూడ గ్రామానికి చెందిన పసుపుల రాయుడు పాల్గొన్ని సిల్వర్ మెడల్ సాధించాడు.ఈ సందర్భంగా క్రీడాకారుడు రాయుడు ని అభినందిస్తూ మెడల్ సర్టిఫికేట్ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించడం గొప్ప విషయమని రాయుడును స్ఫూర్తిగా తీసుకొని ఎంతో మంది క్రీడాకారులు ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని పేర్కొన్నారు.ప్రతి క్రీడాకారుడికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు

# ప్రభుత్వ భూమి కబ్జా పై స్పందించిన రెవెన్యూ అధికారులు

### -ఫెన్సింగ్ తొలగింపు

### -సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తామని చెప్పిన రెవెన్యూ అధికారులు

షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 12). షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 98 లో పలుగు దగ్గర ప్రభుత్వ భూమి ఫెన్సింగ్ వేశారని గ్రామస్తులు ఫిర్యాదు చేసినారు. నేటి ప్రభాత సూర్య దినపత్రిక లో వాట్సాప్ గ్రూప్ లో వైరల్ కావడంతో స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించి ఫెన్సింగ్ ని తొలగించారు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెన్నకేశవులు హెచ్చరించారు.



త్వరలోనే సర్వే చేయించి హద్దులు నిర్ధారిస్తామని ఆయన వివరించారు. ప్రభుత్వ భూమి కబ్జాపై స్పందించి ఫిర్యాదు చేసిన గ్రామ యువకులను ఆయన అభినందించి న, ఆర్ ఐ చెన్నకేశవులు, గ్రామ యువకులు రమేష్ యాదవ్, పారేష్ యాదవ్, అనేమోని మల్లేష్, కుమ్మరి రాజు, పల్లెమోని వినోద్, విగ్నేష్, మల్లేష్, అంజాద్ ఖాన్, యాదయ్య, మరియు రైతులు పాల్గొన్నారు.



# 'ప్రైవేటు' దోపిడీ




- ప్రైవేటు స్కూల్స్‌లో జోరుగా పుస్తకాల విక్రయం
- తప్పనిసరిగా కొనాల్సిందేనంటున్న పాఠశాలల యాజమాన్యాలు
- నిబంధనలకు విరుద్ధంగా స్టాల్స్ ఏర్పాటు -విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి
- పట్టించుకోని అధికారులు

**రంగా రెడ్డి, ప్రభాత సూర్య (ఎడ్యుకేషన్,)** తుర్కయంజాల్ లోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలను అతిక్రమిస్తున్నాయి. స్కూల్‌లోనే పుస్తకాలు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. ఇందుకు ఏకంగా స్కూళ్లల్లోనే స్టాల్స్ ఏర్పాటు చేశారు. బుక్స్ మాత్రమే కాదు.. యూనిఫాం, టై, బెల్టులు తమ వద్దనే కొనాలని అంటున్నారు. దీంతో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం, టై, బెల్టుల అమ్మకాలతో పాఠశాలల దుకాణాలను మరిపిస్తున్నాయి. ప్రైవేటు బడుల్లో అన్ని సౌకర్యాలు కల్పి స్తూ విద్యనందించాల్సిన యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా విద్యతో వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు.. నర్సరీ మొదలుకొని పదో తరగతి వరకు స్టడీ మెటీరియల్, అదీ ఇదీ అంటూ వేలాది రూపాయల వసూలు చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా నిబంధనలను భేఖాతరు చేస్తున్నా సంబంధిత అధికారులు పాఠశాలల వైపు కన్నెత్తి చూడక పోవడం విమర్శలకు తావిస్తోంది.

**అధిక ఫీజులు.. వసతులు కరువు...**

ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ధేశించిన ఫీజుల కంటే ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు వసతులు కల్పించటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో సామర్థ్యానికి మించి ఇరుకు గదుల్లో 30 నుంచి 50 వరకు విద్యార్థులను కూర్చొబెట్టి పాఠ్యాంశాలు బోధిస్తుండటంతో పాఠ్యాంశాలు అర్థమయ్యేదెలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. మరో వైపు కొన్ని పాఠశాలలో వేలాది మంది విద్యార్థులుంటే టాయ్‌లెట్లు, బాత్‌రూమ్‌లు పదుల సంఖ్యలో ఉండటంతో క్యూలో నిలబడి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇక నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

**షాపులుగా మారిన పాఠశాలలు..**

పాఠశాలలు ప్రారంభమైన నాటి నుంచే ప్రైవేటు పాఠశాలలు షాపులుగా మారాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. పట్టుమని రెండు రోజులు కాకముందే పాఠశాలకు వచ్చిన విద్యార్థుల నుంచి స్టడీ మెటీరియల్ కొనాలనే ఉపాధ్యాయుల ఒత్తిడితో తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతన్నారు. ప్రారంభంలో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాఠ్యాంశాలు మొదలుపెట్టాల్సిన ఉపాధ్యా యులు టై, బెల్టులు, యూనిఫాం, షూ, స్టడీ మెటీరియల్ తప్పనిసరని చెప్పటంతో విద్యార్థులు తల్లిదండ్రులపై ఆర్థికభారంతో సతమతమవుతున్నారు.

**అధిక ఫీజుల నియంత్రణపై అధికారుల పట్టింపేది ?**

కూలీ, నాలీ పనులు చేసుకొని పిల్లలను చదివించాలనే తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధికంగా ఫీజులు పెంచడంతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారింది. అధిక ఫీజులను నియంత్రించాల్సిన అధికారులు సైతం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదని విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. దీంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై దృష్టి సారించి నివారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఔదత్ పూర్ బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నాగలి గిద్ద)

నగల్ గిద్ద మండల పరిధిలోని ఔదత్ పూర్ గ్రామం లో గురువారం తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అందుకు అనుగుణంగానే పాఠశాలలు ప్రారంభం కాకముందే విద్యార్థుల యొక్క నోటు పుస్తకాలను మరియు విద్యార్థుల యొక్క యూనిఫాం లను పాఠశాల ప్రారంభం అయిన మొదటి రోజే విద్యారులకు అందిస్తున్నాం గత బిఆర్ఎస్ అధికారం లో ఉన్న 10 సంవత్సరాలుగా పాఠశాలలు ప్రారంభం అయిన ఒక నెల అయిన సరే పాఠశాలలకు పుస్తకాలు కానీ యూనిఫాం లను కానీ అందించే వారు కాదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం కొత్త ఆలోచనతో ప్రీ ప్రైమరీ వంటి తరగతులను కూడా మొదలు పెడుతుందని రాష్టంలో కొన్ని పాఠశాలలో మొదటగా ప్రారంభిస్తున్నామని తరువాత అన్ని పాఠశాలలో కూడా ఇదే మాదిరిగా తరగతులు నిర్వహిస్తామని ఎమ్మెల్యే అన్నారు విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికఆహారాన్ని అందించాలని ఉద్దేశం తో మధ్యాహ్నం భోజనం లో మంచి ఆహారాన్ని అందిస్తున్నాం అని అలగే 10 వ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం సమయంలో స్పెషల్ తరగతులను ప్రభుత్వం నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థులకు స్నాక్స్ లను కూడా అందివ్వడం జరుగుతుందని వారు అన్నారు పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇంత మంచి పనులను చేపడుతుంది కావున విద్యార్థులు కూడా మంచిగా చదివి గొప్ప స్థాయికి ఎదగాలని విద్యను నేర్పిన గురువులకు మరియు మీ తల్లి తండ్రులకు మంచి పేరును తీసుకొనిరావాలని విద్యార్థులకు ఎమ్మెల్యే గారు తెలిపారు అనంతరం అదే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల ఎం.ఇ.ఓ మండల ఎంపిడిఓ కులకర్ణి మహేశ్వర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సచిన్ పటేల్, సామాజిక శాస్త్ర ఉపాధ్యాయులు గుండేరావు పటేల్, మాజీ ఎంపీటీసీ శేరికర్ పండరి నాథ్, అబ్దుల్ రహీమ్, వై.పండరి , నర్సింగ్ రావు పటేల్,సంతోష్,అంబాజీ,వై.పండరి తదితరులు పాల్గొన్నారు .